www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – I
## TENTH TELUGU MODEL PAPER
## PAPER – II

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | మొత్తం మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు:

i) విద్యార్థులకు ప్రశ్నపత్రం చదువుకోవడానికి అదనంగా 15 నిమిషాలు సమయం ఇస్తారు. మిగిలిన 2.30 గంటల సమయంలో ఇచ్చిన ప్రశ్నలకు (పార్టు – A, B) సమాధానాలు రాయాలి.

ii) పార్టు – A ప్రశ్నలకు జవాబులు సమాధానపత్రంలో రాసి, దానికి పార్టు – B ప్రశ్నపత్రాన్ని జతచేసి ఇవ్వాలి.

| సమయం: 2 గం.15 ని. | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I. అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**1.** కింది వాక్యాలను సంఘటనా వరుస క్రమంలో రాయండి. $4 \times 1 = 4$

అ) దశరథుడిని తన వరాలు ఇప్పుడే తీర్చాలని కైక అంది.

ఆ) రాముడి పట్టాభిషేక వార్తవిని కళ్లలో నిప్పులు పోసుకొంది మంథర.

ఇ) కైక ఆంతరంగిక మందిరానికి వచ్చాడు దశరథుడు.

ఈ) కైకకు రామపట్టాభిషేకం గురించి దుర్బోధ చేసింది మంథర.

కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $4 \times 1 = 4$

అనగ నన‌గ రాగమతిశయిల్లు చునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినుర వేమ!

ప్రశ్నలు:

**2.** పాడగా, పాడగా రాగం ఏమవుతుంది?

**3.** దేని వల్ల పనులు సమకూరుతాయి?

**4.** ఈ పద్యానికి మకుటం ఏమిటి?

**5.** పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలు రాయండి. $4 \times \frac{1}{2} = 2$

ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన మొదటి రాజవంశం శాతవాహనులు. వారి మొదటి రాజధాని అమరావతి అని పిలిచే ధాన్యకటకం. వీరు గొప్పయుద్ధ వీరులని మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో తెలిపాడు. తదనంతరం శ్రీకాకుళం రాజధానిగా చేసుకుని కొంత కాలం, మహారాష్ట్రలోని ప్రతిష్ఠాన పురాన్ని కొంతకాలం పాలన చేశారు. శాతవాహనుల్లో గొప్పయుద్ధ వీరుడు గౌతమీపుత్ర శాతకర్ణి.

ప్రశ్నలు:

**6.** అమరావతి పూర్వనామం ఏమిటి?

**7.** ఇండికా గ్రంథ రచయిత ఎవరు?

www.eenadupratibha.net

**8.** పై పేరాలో ఏ రాజుల గురించి చెప్పారు?

**9.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**కింది సమీక్షను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

ఎన్. గోపి సృజనధార **ఆకాశంలో మట్టి** కవి మట్టిని ప్రాణంలా ప్రేమిస్తాడు. దైవంలా పూజిస్తాడు. "**చెప్పులు లేకుండా నేల మీద తిరుగుతున్నప్పుడల్లా కాళ్లలోంచి పద్యాలు పాకుతాయి**" అనాలంటే ఎంత మమకారం ఉండాలి. ఓ కవితలో అయితే చావు పుట్టుకల మధ్య ఖాళీని కవిత్వంతో నింపేస్తానని శపథం చేస్తాడు. మృత్యువును మళ్లీ బతికిస్తానంటూ ప్రతిన బూనుతాడు.

ప్రశ్నలు:

**10.** **ఆకాశంలో మట్టి** గ్రంథ రచయిత ఎవరు?

**11.** కవి చావు పుట్టుకల మధ్య ఖాళీని దేంతో నింపేస్తానన్నాడు?

**12.** కవి కాళ్ల నుంచి పద్యాలు ఎప్పుడు పాకుతాయి?

**13.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** **(18 మార్కులు)**

**కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** $2 \times 2 = 4$

**14.** దశరథుని పాత్ర స్వభావం రాయండి.

**15.** శ్రీరాముడు తాటకను వధించడం సమర్థనీయమా? కాదా? క్లుప్తంగా రాయండి.

**కింది ప్రశ్నకు 10 – 12 వాక్యాల్లో సమాధానం రాయండి** $1 \times 4 = 4$

**16.** అయోధ్య కాండ ఆధారంగా శ్రీరాముడి గుణగణాలు రాయండి.

**(లేదా)**

విశ్వామిత్ర యాగ సంరక్షణ రామాయణానికి నాంది అని సమర్థిస్తూ రాయండి.

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** $2 \times 5 = 10$

**17.** పల్లెటూళ్లలోని వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలు, అనురాగాన్ని వివరిస్తూ మిత్రుడికి లేఖ రాయండి.

**(లేదా)**

మహిళల పట్ల చూపుతున్న వివక్షను, వారి మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ ధైర్యంగా మెలగాలని తెలియజేసేలా ఒక కరపత్రం తయారు చేయండి.

**18.** **చెట్లు మానవ ప్రగతికి మెట్లు** అని వివరిస్తూ వ్యాసం రాయండి.

**(లేదా)**

ధన్యుడి పాఠ్యభాగ ఆధారంగా చూడాకర్ణుడు, వీణాకర్ణుడి సంభాషణ రాయండి.

**వీణాకర్ణుడు**: మిత్రమా! పైకి చూస్తూ నేల మీద ఎందుకు కర్రతో కొడుతున్నావు?

**చూడాకర్ణుడు**: మిత్రమా! ......

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

సూచన: విద్యార్థులు పార్టు – B సంబంధించిన జవాబులు ఈ ప్రశ్నపత్రంలోనే పూరించి సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వాలి.

$20 \times \frac{1}{2} = 10$

కింది ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా ఇచ్చిన కుండలీకరణాల్లో ఆ సమాధాన అంకెను నమోదు చేయండి.

**1.** "ధనము సర్వశ్రేయములకు నిదానము". (ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి.) ( )

1) ధనము అన్ని శుభంబులకు నిదానము.

2) డబ్బే అన్ని శుభాలకు కారణం.

3) ధనం ఉంటే శ్రేయస్సు కలుగును.

4) ధనంబే అన్ని శ్రేయస్సులకూ గర్వకారణం.

**2.** "నా సైన్యంబును తోడుగా బనిచెదన్". (ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి.) ( )

1) నా సైన్యాన్ని తోడుగా పంపిస్తాను.

2) నా సైన్యాన్ని తొలగిస్తాను.

3) నా సైన్యాన్ని ముందుకు నడిపిస్తాను.

4) నా సైన్యాన్ని తీసుకుని వెళ్లండి.

**3.** జానపదుడు జాబు రాశాడు. (ఈ వాక్యానికి కర్మణి వాక్యం గుర్తించండి.) ( )

1) జానపదుని యొక్క జాబు రాయబడెను.

2) జానపదుని జాబు రాయించారు.

3) జాబు రాయించాడు జానపదుడు.

4) జానపదునిచే జాబు రాయబడింది.

**4.** "శివాజీచే యవన స్త్రీ గౌరవింపబడింది." (ఈ వాక్యానికి కర్తరి వాక్యం గుర్తించండి.) ( )

1) యవన స్త్రీ శివాజీని గౌరవించింది.

2) శివాజీచే యవన స్త్రీని గౌరవించాడు.

3) శివాజీ యవన స్త్రీని గౌరవించాడు.

4) శివాజీని యవన స్త్రీని గౌరవించారు.

**5.** "నా వృత్తాంతం ఇతరులతో చెప్పుకోవడం న్యాయమైంది కాదు" అని హిరణ్యకుడు అన్నాడు. (ఈ వాక్యానికి పరోక్ష వాక్యాన్ని గుర్తించండి). ( )

1) నా వృత్తాంతం ఇతరులతో చెప్పడం న్యాయం కాదు అని హిరణ్యకుడు అన్నాడు.

2) తన వృత్తాంతం ఇతరులతో చెప్పడం న్యాయమైందికాదని హిరణ్యకుడు అన్నాడు.

3) "తన వృత్తాంతం ఇతరులతో చెప్పుకోవడం న్యాయమైందని" హిరణ్యకుడు అన్నాడు.

4) "మా వృత్తాంతం ఇతరులతో చెప్పడం న్యాయంకాదని" హిరణ్యకుడు అన్నాడు.

**6.** సుందరాకాండ చదవమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు (ఈ వాక్యానికి ప్రత్యక్ష వాక్యం గుర్తించండి.) ( )

1) "సుందరాకాండ చదువు" అని నాకు ఉపాధ్యాయుడు చెప్పలేదు.

2) సుందరాకాండ చదువు అని ఉపాధ్యాయుడు చెప్పాడు.

3) ఉపాధ్యాయుడు సుందరాకాండ చదమని నాకు చెప్పాడు.

4) "సుందరాకాండ చదువు" అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

7. "మానవుడు ఉన్నత లక్ష్యాలను సాధించకూడదు". ( దీనికి వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి.) ( )

1) మానవుడు ఉన్నత లక్ష్యాలను సాధించాలి.

2) మానవుడు ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు.

3) మానవుడు లక్ష్యాలు సాధించకపోవచ్చు.

4) మానవుడే లక్ష్యాలను సాధించగలడు.

8. రాము పాటలు వింటూ, నిద్రపోయాడు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) భావార్థకం 2) ఛేదర్థకం 3) సంశ్లిష్టవాక్యం 4) సంయుక్తవాక్యం

9. సూర్య చంద్రులు తేజోవంతులు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం 3) ఆత్మార్థకం 4) సంయుక్త వాక్యం

10. రవి అన్నం తిని బడికి వెళ్లాడు. (గీతగీసిన పదం ఏ అసమాపక క్రియకు చెందిందో గుర్తించండి.) ( )

1) క్త్వార్థం 2) అనుమత్యర్థకం 3) ఛేదర్థకం 4) శత్రర్థకం

11. మీరెందుకు అలా మాట్లాడుతున్నారు? (ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) విధ్యర్థకం 2) సామర్థ్యార్థకం 3) ప్రశ్నార్థకం 4) సంభావనార్థకం

12. దయచేసి అక్క చెప్పేది విను. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) నిషేధార్థకం 2) ప్రార్థనార్థకం 3) అనుమత్యర్థకం 4) ప్రశ్నార్థకం

13. అబద్ధాలు ఆడవద్దు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) ఛేదర్థకం 2) విధ్యర్థకం 3) నిషేధార్థకం 4) ఆశ్చర్యార్థకం

14. మీరిక వెళవచ్చు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) అనుమత్యర్థకం 2) నిషేధార్థకం 3) ఆశ్చర్యార్థకం 4) భావార్థకం

**కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

15. పురిటిలోనే సంధి కొట్టడం:

16. నీరుకారి పోవడం:

17. గ్రామోద్ధరణం:

**కింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.**

18. పొద్దస్తమానం

19. చివాట్లు పెట్టడం

20. చెల్లాచెదురు

# పార్టు – A

## సమాధానాలు

**I. అవగాహన – ప్రతిస్పందన**

**1. కింది వాక్యాలను సంఘటనా క్రమంలో రాయండి.**

అ) దశరథుడిని తన వరాలు ఇప్పుడే తీర్చాలని కైక అంది.

ఆ) రాముడి పట్టాభిషేక వార్తవిని కళ్లలో నిప్పులు పోసుకొంది మంధర.

ఇ) కైక ఆంతరంగిక మందిరానికి వచ్చాడు దశరథుడు.

ఈ) కైకకు రామపట్టాభిషేకం గురించి దుర్బోధ చేసింది మంధర.

జ: (ఆ) రాముడి పట్టాభిషేక వార్త విని కళ్లల్లో నిప్పులు పోసుకొంది మంధర.

(ఈ) కైకకు రాముడి పట్టాభిషేకం గురించి దుర్బోధ చేసింది మంధర.

(ఇ) కైక ఆంతరంగిక మందిరానికి వచ్చాడు దశరథుడు.

(అ) దశరథుడిని తన వరాలు ఇప్పుడే తీర్చాలని కైక అంది.

**కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

అనగ ననగ రాగమతిశయిల్లు చునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినుర వేమ!

ప్రశ్నలు:

**2.** పాడగా, పాడగా రాగం ఏమవుతుంది?

జ: పాడగా పాడగా రాగం అభివృద్ధి చెందుతుంది.

**3.** దేని వల్ల పనులు సమకూరుతాయి?

జ: సాధన వల్ల పనులు సమకూరుతాయి

**4.** ఈ పద్యానికి మకుటం ఏమిటి?

జ: విశ్వదాభిరామ వినురవేమ

**5.** పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

జ: తినగా, తినగా ఏది తియ్యగా మారుతుంది?

**కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలు రాయండి.**

ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన మొదటి రాజవంశం శాతవాహనులు. వారి మొదటి రాజధాని అమరావతి అని పిలిచే ధాన్యకటకం. వీరు గొప్పయుద్ధ వీరులని మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో తెలిపాడు. తదనంతరం శ్రీకాకుళం రాజధానిగా చేసుకుని కొంత కాలం, మహారాష్ట్రలోని ప్రతిష్ఠానపురాన్ని కొంతకాలం పాలన చేశారు. శాతవాహనుల్లో గొప్పయుద్ధ వీరుడు గౌతమీపుత్ర శాతకర్ణి.

ప్రశ్నలు:

**6.** అమరావతి పూర్వనామం ఏమిటి?

జ: అమరావతి పూర్వనామం ధాన్యకటకం.

**7.** ఇండికా గ్రంథ రచయిత ఎవరు?

**జ:** ఇండికా గ్రంథ రచయిత మెగస్తనీస్.

**8.** పై పేరాలో ఏ రాజుల గురించి చెప్పారు?

**జ:** పై పేరా శాతవాహన రాజుల గురించి చెబుతుంది.

**9.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**జ:** శాతవాహనుల్లో గొప్ప యుద్ధ వీరుడు ఎవరు?

**కింది సమీక్షను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఎన్. గోపి సృజనధార **ఆకాశంలో మట్టి**. కవి మట్టిని ప్రాణంలా ప్రేమిస్తాడు. దైవంలా పూజిస్తాడు. **"చెప్పులు లేకుండా నేల మీద తిరుగు తున్నప్పుడల్లా కాళ్లలోంచి పద్యాలు పాకుతాయి"** అనాలంటే ఎంత మమకారం ఉండాలి. ఓ కవితలో అయితే చావుపుట్టుకల మధ్య ఖాళీని కవిత్వంతో నింపేస్తానని శపథం చేస్తాడు. మృత్యువును మళ్లీ బతికిస్తానంటూ ప్రతిన బూనుతాడు.

ప్రశ్నలు:

**10.** **ఆకాశంలో మట్టి** గ్రంథ రచయిత ఎవరు?

**జ:** ఆకాశంలో మట్టి గ్రంథ రచయిత ఎన్. గోపి.

**11.** కవి చావుపుట్టుకల మధ్య ఖాళీని దేంతో నింపేస్తానన్నాడు?

**జ:** కవి చావు పుట్టుకల మధ్య ఖాళీని కవిత్వంతో నింపేస్తానన్నాడు.

**12.** కవి కాళ్ల నుంచి పద్యాలు ఎప్పుడు పాకుతాయి?

**జ:** చెప్పులు లేకుండా నేలమీద తిరిగేటప్పుడు కవి కాళ్ల నుంచి పద్యాలు పాకుతాయి.

**13.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**జ:** కవి మట్టిని ఎలా ప్రేమిస్తాడు?

**II.** **వ్యక్తీకరణ – సృజనాత్మకత**

**కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.**

**14.** **దశరథుడి పాత్ర స్వభావం రాయండి.**

**జ:** **దశరథుడి పాత్ర స్వభావం:** ఇతడు కోసల దేశరాజు. దేవతల తరపున ఎన్నో యుద్ధాలు చేశాడు. ఈయన పరిపాలనలో రాజ్యం సుభిక్షంగా ఉండేది. ధర్మవర్తనుడు. శ్రీరాముడిపై అమితమైన ప్రేమానురాగాలు ఉన్నవాడు. కైకేయికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సత్యసంధుడు.

**15.** **శ్రీరాముడు తాటకను వధించడం సమర్థనీయమా? కాదా? క్లుప్తంగా రాయండి.**

**జ:** రాముడు తాటకను చంపడం సమర్థనీయమే! ఆమె స్త్రీ అయినప్పటికీ అమితమైన బలంతో సాధుజనులను, ఋషులను హింసించేది. భక్షించేది. ఆమె బారిన పడి జనపదాలే కీకారణ్యంగా మారిపోయాయి. అలాంటి లోకకంటకిని రాముడు చంపడం సమర్థనీయం.

**కింది ప్రశ్నకు 10 – 12 వాక్యాల్లో సమాధానం రాయండి.**

**16.** **అయోధ్య కాండ ఆధారంగా శ్రీరాముడి గుణగణాలు రాయండి.**

**జ:** **శ్రీరాముడి గుణగణాలు:** శ్రీరాముడు సద్గుణవంతుడు. రూపంలోనూ, గుణంలో శ్రేష్ఠుడు. మహావీరుడు. మృదుభాషి. శరణన్న వారిని కాపాడతాడు. కోపం, గర్వం లేనివాడు. సత్యం పలికేవాడు. పరుల సంపదను ఆశించనివాడు. దీనులను ఆదుకునేవాడు. కాలాన్ని వృథాచేయకుండా జ్ఞానులతో, సజ్జనులతో వివిధ విషయాలు చర్చించేవాడు. వినయశీలి. తల్లిదండ్రులు, గురువుల పట్ల నిశ్చలభక్తి ఉన్నవాడు. సోమరితనం, ఏమరుపాటు లేనివాడు. కళల్లో ఆరితేరినవాడు. అసూయ, మాత్సర్యం లేనివాడు. ప్రజల పట్ల వాత్సల్యం గలవాడు.

(లేదా)

**ప్రశ్న: విశ్వామిత్ర యాగ సంరక్షణ రామాయణానికి నాంది అని సమర్థిస్తూ రాయండి.**

జ: **విశ్వామిత్ర యాగ సంరక్షణమే రామాయణానికి నాంది:** విశ్వామిత్రుడితోపాటు యాగ సంరక్షణకు వెళ్లిన రామలక్ష్మణులు అనేక విద్యలు నేర్చుకున్నారు. దుష్టురాలైన తాటకను వధించడంతో రాముడు రాక్షస సంహారానికి పూనుకున్నాడు. సిద్ధాశ్రమంలో యజ్ఞ సంరక్షణ సమయంలో మారీచ, సుబాహులను నిలువరించి రాక్షసులకు తన భుజబల శౌర్యపరాక్రమాన్ని చాటి చెప్పాడు శ్రీరాముడు. శాపవశమైన **అహల్య**కు శాపవిమోచనం కలిగించి తాను మానవ రూపంలో ఉన్న మహాత్ముడిననే సందేశాన్ని లోకానికి తెలిసేలా చేశాడు. శివధనుస్సు విరిచి సీతాదేవిని వివాహం చేసుకుని తన అసాధారణ శక్తిసామర్థ్యాలను బహిర్గతం చేశాడు. అందుకే విశ్వామిత్ర యాగ సంరక్షణమే రామాయణానికి నాంది అని చెప్పవచ్చు

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**17. పల్లెటూళ్లలోని వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలు, అనురాగాన్ని వివరిస్తూ మిత్రుడికి లేఖ రాయండి.**

జ: పల్లెటూరి సంబంధ బాంధవ్యాలను వివరిస్తూ లేఖ.

ఏలూరు,

తేదీ: 20-9-2016.

ప్రియమైన మిత్రుడు వినయ్‌కు,

నీ మిత్రుడు ప్రవీణ్ వ్రాయునది. ఉభయకుశలోపరి. నేను బాగానే చదువుతున్నాను. నీవు బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను. మొన్న సెలవులకు మా ఊరు వస్తానన్నావు కానీ రాలేదు. మా ఊళ్లో పచ్చని పంట పొలాలు, సెలయేటి గలగలలు ఉంటాయి. ఇక మానవ సంబంధాలు చూస్తే పేర్లతో పిలుచుకోవడం అనేది ఉండదు. అందరూ బంధువుల వరుసలోనే పిన్ని, బాబాయ్, అత్త, మామయ్య, అక్క, అన్న అని పిలుచుకుంటాం! అన్ని పండగలూ అందరం కలిసి చేసుకుంటాం! ఏ వేడుకైనా ఒకరికొకరం సహాయం చేసుకుంటూ అందరం **తలలో నాలుకలా** కలసిమెలసి ఉంటాం. పొలంలో పండే కూరగాయలు, పాలు మిగతా వస్తువులు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటాం! అందుకే మిత్రమా! మానవ సంబంధాలు పల్లెటూళ్లలోనే బతికున్నాయి. ఈసారైనా సెలవుల్లో మా ఊరు వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించు. ఉంటాను.

ఇట్లు,

నీ ప్రియ మిత్రుడు

ప్రవీణ్

చిరునామా:

పేరు:

తరగతి:

పాఠశాల పేరు:

వీధి పేరు:

గ్రామం:

మండలం:

జిల్లా:

www.eenadupratibha.net

**(లేదా)**

**ప్రశ్న: మహిళల పట్ల చూపుతున్న వివక్షను, వారి మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ ధైర్యంగా మెలగాలని తెలియజేసేలా ఒక కరపత్రం తయారు చేయండి.**

జ: **"స్త్రీ అబల కాదు సబల"**

సోదరీమణులారా!

**ధైర్యే సాహసే లక్ష్మీ** అన్నారు పెద్దలు. నేటి సమాజం స్త్రీల పట్ల ఎంతో వివక్షను చూపుతోంది.

స్త్రీ లేనిదే సమాజమే లేదని గుర్తించక ఆడపిల్లలు పుట్టకుండా భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ స్త్రీగా పుట్టినా అవిద్య, అనాదరణకు గురవుతున్నారు. ప్రతీరోజూ అనేక అవమానాలకు ఎదుర్కొంటున్నారు. ఆకతాయిల వేధింపులు, వరకట్న బెదిరింపులు, పురుషులతో సమానం కాదన్న అదిలింపులు కనిపిస్తున్నాయి! మహిళ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

జరుగుతున్న అవమానాలు, అపాయాలను ఎదిరించాలేగాని ఆత్మన్యూనతతో బాధపడవద్దు. స్త్రీలు ఏమీ చేయలేరు అనే సంకోచాన్ని విడనాడండి. అన్యాయాన్ని ఎదురించేలా మనం ఎదుగుదాం! ప్రతీ బాలిక చదువుకోవాలనే నినాదంతో ముందుకు పయనించి అక్షరాస్యులుగా చేద్దాం!

మహిళా మండలి సమావేశాల్లో మహిళలందరూ పాల్గొనేలా చేసి స్ఫూర్తివంతమైన ఉపన్యాసాలు వినిపిద్దాం! అదర్శవంతమైన మహిళా శిరోమణుల గురించి తెలుసుకునేలా చేద్దాం! స్త్రీ అబల కాదు సబల అని నిరూపిద్దాం.

ఇట్లు

దుర్గాబాయి మహిళా సంఘం,

విజయవాడ

**18.** "చెట్లు మానవ ప్రగతికి మెట్లు" అని వివరిస్తూ వ్యాసం రాయండి.

జ: **చెట్లు మానవ ప్రగతికి మెట్లు**

చెట్లు లేనిదే మనిషిలేడు. మానవ సమాజమే లేదు. అనాది కాలం నుంచి మానవులు చెట్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చి **వనమహోత్సవం** నిర్వహించేవారు. చెట్లు బొగ్గుపులుసు వాయువు (కార్బన్‌డైఆక్సైడ్)ని పీల్చి ప్రాణవాయువు (ఆక్సిజన్)ను మనకు అందించడం ద్వారా మానవ మనుగడకు మూలాధారాలవుతున్నాయి.

చెట్ల వల్ల మానవుడికే కాదు. ప్రకృతికి ఎంతో లాభముంది. జీవరాశులన్నీ చెట్ల ఆధారంగా బతుకుతున్నాయి. పూలు, పండ్లు, కలప, నీడ, గాలి, వంట చెరకు, వర్షం...ఇవన్నీ మనకు చెట్ల నుంచే లభిస్తున్నాయి. (కొన్ని ప్రత్యక్షంగా, మరికొన్ని పరోక్షంగా...) అంతేకాకుండా పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుతున్నాయి.

ప్రతీ వ్యక్తీ ఒక్కో మొక్కను నాటి, వాటిని పెంచాలి. వనం-మనం, వనమహోత్సవం, నేషనల్ గ్రీన్‌కోర్ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని మొక్కలను రక్షించడం, చెట్ల ఉపయోగాలను వివరించే ప్రదర్శనల్లో పాల్గొనడం లాంటివి చెయ్యాలి. చెట్లు నరకడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలి.

చెట్లు లేనిదే మానవ మనుగడలేదన్న నిజాన్ని మానవులందరూ గుర్తించాలి. **కోటి మొక్కల ఉద్యమం**లో స్వచ్ఛందంగా అందరూ పాల్గొనేలా కృషి చేయాలి.

**(లేదా)**

ప్రశ్న: **ధన్యుడి పాఠ్యభాగ ఆధారంగా చూడాకర్ణుడు, వీణాకర్ణుడి సంభాషణ రాయండి.**

**వీణాకర్ణుడు:** మిత్రమా! పైకి చూస్తూ నేల మీద ఎందుకు కర్రతో కొడుతున్నావు?

**చూడాకర్ణుడు:** మిత్రమా! ......

జ: **చూడాకర్ణ, వీణాకర్ణుల సంభాషణ:**

**వీణాకర్ణుడు:** మిత్రమా! పైకి చూస్తూ నేల మీద ఎందుకు కర్రతో కొడుతున్నావు?

**చూడాకర్ణుడు:** మిత్రమా! ఒక ఎలుక రోజూ, నేను చిలుక కొయ్యపై దాచుకుంటున్న అన్నాన్ని తిని వెళ్లిపోతుంది.

**వీణాకర్ణుడు:** నిజమా!

**చూడాకర్ణుడు:** నిజమే! ఆ ఎలుక వల్ల నాకు ఇబ్బంది ఉంది.

**వీణాకర్ణుడు:** ఏమిటి? ఎక్కడి ఎలుక? ఎక్కడి చిలుకకొయ్య? అంత చిన్న జంతువుకు అంత ఎత్తు ఎగరగల బలం ఎలా వచ్చింది? ఎలుకకు ఇంతబలం వచ్చిందంటే అది ఇక్కడే నివాసం ఉంటుందన్న మాట!

**చూడాకర్ణుడు:** నీవు చెప్పినట్లే చాలాకాలం నుంచి ఎలుక నా ఇంట్లోనే ఒక కన్నంలో నివాసం ఉంటుంది. దానికి తగిన గుణపాఠం చెప్పాలి. దానికన్నాన్ని తవ్వి చూస్తాను.

**వీణాకర్ణుడు:** సరేలే మిత్రమా! తవ్విచూడు.

## పార్టు – B

## సమాధానాలు

1-2; 2-1; 3-4; 4-3; 5-2; 6-4; 7-1; 8-3; 9-4; 10-1; 11-3; 12-2; 13-3; 14-1.

15) పని మొదలు పెట్టగానే ఆగిపోవడం

16) నిస్సత్తువకు గురికావడం

17) గ్రామాన్ని బాగుచేయడం

18) నేను పొద్దస్తమానం పుస్తకాలతో గడుపుతాను

19) ఇంటిపని సరిగా చేయనందుకు నన్ను మా మాస్టారు చివాట్లు పెట్టారు

20) నా చేతిలో చిల్లర చేజారిచెల్లా చెదురుగా పడిపోయింది

**రచయిత: కె. లీలా కుమార్**

www.eenadupratibha.net